ఆంధ్రజ్యోతి
WWW.ANDHRAJYOTHY.COM
హనుమకొండ రూరల్
HANUMAKONDA RURAL ■ మంగళవారం 2 సెప్టెంబరు 2025
• పరకాల • నడికూడ • ఆత్మకూరు • దామెర • శాయంపేట • ఎల్కతుర్తి • భీమదేవరపల్లి • కమలాపూర్ • ఐనవోలు • ధర్మసాగర్ 8

# డీపీఎస్‌లో ముగిసిన క్రీడా పోటీలు

ధర్మసాగర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన క్రీడా పోటీలు ముగిసినట్లు ఆ పాఠశాల చైర్మన్ రవి కిరణ్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ వైస్ ప్రెసిడెంట్ రాకేష్‌రెడ్డి మాట్లాడారు. విద్యతో పాటు విద్యార్థులు క్రీడల్లో ముందుండాలన్నారు. క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం, క్రమ శిక్షణ అలవడుతుందన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇన్నారెడ్డి, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న రవికిరణ్‌రెడ్డి, రాకేష్‌రెడ్డి